విశాలాంధ్ర

★ కథానిక ★

చిన్నవాటి స్మృతి

కుమారిశైల బాలదాస్

మహాయ్య త్వరగా కోర్టుకు వెళ్లిపోవాలని తొందర చేస్తున్నారు. ఆఫీసులో కూర్చుని మా ర్వాడి గారి నారాయణ్‌తో ఏవో కేసు పోగట్టాలు శాబోలు సు మాట్లాడుతున్నారు. అత్తయ్య దబ్బున వంటచేయాలని తొందర పడుతున్నది. కూరగాయలు తరిగి పొయ్యిమీద పెట్టింది. మాహయ్య ఫైలుకోసం కేకవేస్తే వెళ్లి కాగితాలందిస్తున్నాను. మా హయ్య ఫైలుతెరచి చూస్తూ తలవంచుకునే "లైలా! స్మృతిగారింటికి వెళ్లావమ్మా! అన్నారు.

"లేదుమావా!"

"పాపం!" అని మళ్లీ ఫైలు తెరచి కాగితాలమీద ఏమో మార్కుచేసుకుంటున్నారు.

"ఏం! అలా అడగేరేం మావయ్యా!"

"ఊహుం ఏం లేదు; పరీక్షలై పోయాయి కదా, నువ్వింకా లైలను చూడలేదా? అని!"

మావయ్య మాటలలో ఏదో అర్థం వుంది. నాకు తెలియ నియ్యడంలేదు. స్మృతి నేనూ స్నేహితులం. స్మృతి కంపాలివారిపిల్ల. ఆమెతో అంతిగా రాకుకురాకుకు తిరగకూడదని మా బంధువు లప్పుడప్పుడు అనడంకద్దు. మావయ్యకికూడా స్మృతి యింటికి నేను వెళ్లడం యిష్టంలేదేమో! అయితే అంత ప్రత్యేకం వన్ను పిలిచి ఎందుకడుగుతారు? ఏదో కొంప మునిగిపోయినట్లు!

మావయ్య కోర్టుపని తొందరలో వున్నారు. అవును, స్మృతిని చూసి కాలంగడుపుకుంటాను. పరీక్షలు; వెళ్లి చూడలేకపోయాను. ఇక మావయ్య గడిలో వుండలేక వంటింట్లోకి వెళ్లిపోయాను.

అత్తయ్య చెప్పింది; స్మృతి భర్త గణేశ్ చనిపోయాడని. పాపం, స్మృతికి ఎంత కష్టకాలం; రోజులు గడవడమే అబ్బురం!

స్మృతి విదవక్లాసు చదువుతుండగా వివాహమయింది. అంతటితో చదువుకు స్వస్తిచెప్పింది. ఒకేబల్లో మేమిద్దరం కలిసి చదువుకున్నాం; ఆటలూ; పాటలూ బాల్యమంతా ఎంత హాయిగా గడిచిపోయింది...స్మృతికి పదమూడో ఏడు రాగానే అత్తవారింటికి కాపరానికి వెళ్లిపోయింది. అత్తవారిల్లు కూడా ఆడూరే; కనుక నేను తిరుచు వెళుతూండేదానిని; చిన్నవాటి ముచ్చట్లను చెప్పుకుంటూ కాలం గడిపే వాళ్లం. ఒకరోజు స్మృతి నేనూ కలసి వాళ్లే పెరట్లో కానిత్మ మెక్కను జాబే; దానిమ్మ మెక్క పెరిగి పెద్దదైంది. చిగుళ్లను చిగిర్చింది. ఎర్రని పూలను పూసింది. పిందెలతో చిన్న కమగాయలతో పాలపెళ్లికలె కలకల్లాడుతూ ఎప్పుడు వెళ్లినా స్మృతికన్నా ఆ మొక్కే నన్ను ముందు పలకరిస్తున్నట్లనిపిస్తుంది.

స్మృతిసంసారం ఒడుదుడుకుల్లోనే వుంది. గణేశ్ ఏమంత చదువుకున్న వాడుకాదు. స్కూలుఫైనల్ తప్పుతూ వచ్చాడు. ఉద్యోగం దొరకలేదు; వృత్తివిద్య తండిపెట్టడంలేదు. చిట్టచివరకు ఒక ఇనపకార్ఖానాలో వీళ్లే రూపాయలమీద నౌకరీలో చేరాడు. ఇప్పుడు స్మృతికి ముగ్గురు బిడ్డలు; పాపం ఇద్దరు పిల్లలూ దక్కకుండా పోయారు; భర్త పోయాడు; పిల్లలెవరూ చేతికందిరాలేదు. స్మృతిని చూద్దామని అనుకున్నాను. వెళ్ళేముందు 'మీరా'గారి యింటికి వెళ్ళాను.

మీరా మావయ్య కూతురు స్మృతి ఇంటి ఎదురిల్లే మీరాది. నేను వెళ్లి టప్పటికి మీరా టీ త్రాగుతున్నది. ఆయా పిల్లలను అడిగుతున్నది. పెద్ద కొడుకు కూతురూ నర్సు చెపుతున్న 'నర్సరీరైమ్స్'ను కంఠస్థంచేస్తున్నారు.

నెలకు మూడురూపాయలకు ఇల్లు అవీతుడవటం అంట్లు తోమటం ఇల్లాంటి పన్లు చేసేది. ఇంకేదైనా ఏపని చెప్తే ఆ పని చేసేది. అందులో గర్భవతి. ఎలాగైతేనేం గణేశ్ మరు మాకులకు అసెంబ్లీలలచాలీచాలనితిళ్ళకు సరిపోయేది. నిన్న సాయంత్రం హఠాత్తుగా వచ్చిపోయాడు. కానీలేదు; దహనానికి చందా చేయవలసి వచ్చింది."

"పాపం యింత సంసారంతో ఎలా వెనకేసికోగలరు?" అన్నాను.

"నయం. నూరికి కాబూలీవాళ్ళ దగ్గర్నుండి అప్పుచేసి రెండువందలిచ్చాడు. ఆ కాబూలీవాళ్లు రోజూ వచ్చి పీక్కుతినేవాళ్లు. అది చూడలేక మావారు ఆ బాకీ తీర్చేసారు. అది రెండు సంవత్సరాలనాటి మాట. నీకు స్మృతి చెప్పలేదా?"

"లేదు. ఎలాగైతేనేం. నీవు చాలా ఉపకారం చేసావు. నేను వెళ్లా" అంటూ స్మృతి యింటికి వచ్చాను.

"హల్లో! కబురందిందా?"

"ఇప్పుడే మావయ్యచెప్తే పరిగెట్టుకుంటూ వచ్చా స్మృతి ఏది...?

"ఇష్! అరవకు." అంటు తలుపు వేసిఉన్న గదివేపు వ్రేలు చూపుడు గణేశ్‌ను తీసుకు పోయేటప్పుడు, అంతవరకు ధైర్యంగాఉన్న స్మృతి నిలువునా కూలిపోయింది! ఏడవసెల. అందు చేత చాలా ప్రమాదస్థితిలో ఉన్నది. ఇప్పుడు స్మృతి దగ్గర గీతా ఉన్నది. "పిళ్ళసంగతేం కావాలి? దహనంకన్న చందా చేసారుట. మీరా యిప్పుడు చెప్పింది. ఏది లేకపోయినా ఇల్లు ఉన్నది. తిన్నా తినకపోయినా కొంప ఉన్నది నయం కాదా?" అన్నాను.

రణధీర్ ఉలిక్కిపడి "నీకు పిచ్చా ఏమిటి? కొంపేమిటి? సూరికిచ్చినడబ్బు కాబూలీవాళ్ళ దగ్గర్నుండి అప్పుతేసాడుగా గణేశ్. ఆ సమ్మెలో నేను అరెస్టుఅయ్యాను. ఆ కాబూలీవాళ్ళు నానా అల్లరు పెట్టేవారుట. ఆ అల్లరు భరించలేక మీ మీరకుకు సురేష్ బాబుకి యిల్లు తనఖావ్రాసి యిచ్చాడట. ఏనిమిషాన్నైనా వీళ్ళను ఇంట్లో నుంచి తరిమేయగలరు." నాకు ఆశ్చర్యం వేసింది. మీరా ఏదో దానంచేసినట్లు మాట్లాడిం! అయినా మీరా వీళ్ళకు నీడలేని పక్షులకుమల్లే తామివేయుకు.

గీతా నన్ను చూడగానే "హల్లో! పరీక్షలు బాగా వ్రాసావా" అని అడిగింది. "ఏదో వ్రాసాను గణేశు నిన్న నే చచ్చిపోయాడా? నీ దగ్గర అన్న సంగతులు విని ఆ తరువాత స్మృతిని చూడటానికి వెళ్తాను."

"డ్రాయింగ్ రూమ్‌లో కూచో నేను వాష్‌చేసికొనివచ్చి సావకాశంగా చెప్తాను. అంతవరకు ఈ పుస్తకం చదువుతూఉండు; అని అంటూ ఒక పనల అందించింది.

"గీతా! యీ పుస్తకం నీవు చదివావా" అని అడిగా.

"ఇది గణేశ్‌ది. గణేశ్ ఈపుస్తకాలు ఎవ్వరికీ ఇవ్వవద్దని చెప్పాడట" అని లోపలికి వెళ్ళిపోయింది, మొహం కడుక్కోడానికి.

గణేశ్‌లో వ్యక్తిత్వం వుండేది. గణేశు కార్మికనాయకుడు. 'సూరి'అనే కూలి కార్ఖానాలో పనిచేస్తు కార్మికుల చేతులు విరుచుకున్నాడు. గణేశు సూరి చేత కాంపెన్‌సేషన్ ఫ్యామిలీపెన్‌షన్ కోసం అధికార్లకు దరఖాస్తు పెట్టించాడు. యజమాని దరఖాస్తును బుట్టదాఖలు చేసాడు. కార్మికులు సమ్మె చేశారు. ఆ సమ్మెలో రణధీర్ గణేశుకు గురువయ్యాడు. చివరకు గణేశ్ ఒక కాబూలీవాడి దగ్గర్నుండి రెండు వందలు అప్పుతేసి సూరి కిచ్చాడు. గణేశ్ కూలీలసంఘం స్థాపించి కూలీల హక్కులకోసం పోరాడేవాడు. అధికార్లకందరికీ గణేశ్ అంటే ఒళ్ళు మంట.

గీతా వచ్చింది. టీ త్రేతీకుకుని 'బాయ్' వచ్చాడు! గీత మొదలు పెట్టింది. "పరీక్షలకని చదువుతు, నాలుగు నెలలైంది. నీవు ఇటువైపు వచ్చి. నీకు తెలుగుగా గణేశ్ అంటే అధికార్లకందరికీ కోపమని; ఒకరోజు కార్ఖానాలో ఏదో షాక్‌వలనో మరి దేనివేతో గణేశ్‌కు పక్షవాతంవచ్చింది. పాపం స్మృతి ఏంచేస్తుందికి? నీవు చదువుకుంటున్నావని పరీక్షలని మీయింటికి వెళ్ళలేదట. అంతేగాకుండ నిరుపేదలరాలు స్మృతి తల్లితండ్రులు ఒకేసారి చచ్చిపోయారటకదా! ఆరోజు నుండి అటువైపు స్మృతివెళ్ళటం మానేసింది. స్మృతి పెరట్లో ఏవో కాయగూరలు వేసింది. వాటిని కంపలవాళ్ళ కమ్మేస్తే."

గీతా, రణధీర్ లిద్దరు గ్రాడ్యుయేట్లు రాజకీయంలో పనిచేసేవారు. ఒకపూట తిండి ఉంటే రెండవ పూటలేదు. ఎప్పుడు నవ్వుతునే ఉంటారు. వీళ్ళకి ఇద్దరు పిల్లలు. రణధీర్ మంచిచక్కని; గణేశ్ పెద్దకొడుకు వయస్సు ఏడు సంవత్సరాలు. నేను రణధీర్ ఆలోచించాము ఏం చెయ్యాలా అని. వీళ్ళ జీవనోపాధి ఎలాగ?

స్మృతికి ధైర్యం ఎక్కువ. పెరట్లో ఏదో కూర నారలు పండించి కంపవాళ్ల కమ్మితే అధకు పక్షం పావలా డబ్బులు దొరుకుతాయి రోజుకు. పని చేయటానికి ఓపికలేదు స్మృతికి కనుక కుట్లు అవీ కుట్టితే ఎలాగైనా నెలకు పది రూపాయలు దొరుకుతాయి అని ధైర్యంగా చెప్పింది స్మృతి "ఈ కొంప ఉంటేఛాలు" అని అన్నది "కావలిస్తే యీగది నెలకు రెండు రూపాయలకు అద్దెకిస్తాను" అని అన్నది. గీత అన్నయ్యకు పిల్లలులేరుట. అంచేత స్మృతి పెద్ద కొడుకును చేరదీసి చదివిస్తానని ఒప్పుకుంది. స్మృతి పెద్ద కొడుకును గీతావుట్టింటికి వెళ్లకూతీసుకుపోయింది.

చాలా కష్టంతో స్మృతి, తన ముగ్గురు బిడ్డలతో కాలక్షేపంచేస్తున్నది. ప్రతిరోజు నేను, రణధీర్ స్మృతి యింటికి వెళ్ళేవాళ్ళం. అప్పుడప్పుడు నాటలుగా స్మృతి ఏడ్చేది; పెద్ద కొడుకుని గీతతో పంపేసింగుకు! ఏంచేస్తుంది? నెలకూ పదిహేనురోజులు స్మృతి పస్తుపడుకునేది

చాలా అర్జెంటు పనిమీద నేను 'టాటా' వెళ్ళవలసివచ్చింది. రెండు మూడు నెలలు గడిచిపోయింది. పట్టుమని ఒక ఊళ్లో వారంరోజులైనా ఉండకపోవటట్టి నాకు స్మృతి ఉత్తరాలు సరిగ్గా అందేవికావు. నా ఉత్తరాలు 'టాటా' ఎడ్రెస్‌కు వచ్చేవి. నేను టాటా వెళ్ళినప్పుడు నాకు అందేవి. స్మృతి బాలగోతేదీన వ్రాసిన ఉత్తరం నాకు ఇరవైయో తేదీన అందింది. అందులో 'రణధీర్' అరెస్టు అయ్యాడని గీతా యింకా పుట్టింటినుండి రాలేదని తాను చాలాచిక్కుల్లోఉందని వ్రాస్తూ నన్ను వెంటనే రమ్మనివ్రాసింది. నాకే అర్థం కాలేదు. నేను ఆరోజే బయలుదేరాను. దినులు వేసింది. మనస్సు మనసులో లేదు!

ఖరగ్‌పూర్‌లో పేపరు కొన్నాను. పైపేజీలైన్లు చదివాక 'వాయ్‌రెమ్' వాడ్డి పిలిచి టీ కప్పుకొన్నాను. నా ఎదటి సీటులో కూచున్నాయన పేపరు అడిగాడు. ఆయన చదువుకున్నాడు నేను టీత్రాగుతూబూటుకంపెనీమందుల ఎడ్వర్టైజుమెంటు, పేపరు పేజీ వుంది పేపరు చివర మా ఊరుపేరుతో నాలుగైదు లైన్లు ఏదోవార్తఉంది. మా ఊరు పేరుచూడగానే ఏమై ఉంటుందా అని ఆయన దగ్గరనుండి పేపరు తీసుకున్నా; వార్తయిం. "18 వ తేదీ సాయంకాలం ఒక శ్రీ ముగ్గురు బిడ్డలతో కలసి చెరువులోపడి ఆత్మహత్య చేసుకుంది. పిల్లల్ని పోషించలేక, మరో జీవనోపాధిలేక చనిపోయిందని తెలుస్తున్నది"! నాతల తిరిగిపోయింది. స్మృతి అయి ఉంటుంది. తప్పకుండా. మళ్లీ - అబ్బే స్మృతికాదు. యింకెవరో - దిగులు మరీ హెచ్చింది.

స్టేషనులో బండి ఆగింది ఎప్పటి జుబ్బా కూలీలు తిరుగుతున్నారు. ఒకణ్ణి పిలిచాను. ఆరోజు స్టేషన్ చాలా గందడిగా ఉంది ఎన్నో కార్లు, ట్వీడ్ సూట్లు, చేత పూలమాలలు, ఖద్దరు లాల్చీలు, గాంధీటోపీలు, జాకెట్టు టీలెలు, "ఇంతమంది వచ్చారేమిటోయి? ఎవరైనా వచ్చారా ఏమిటి?" అని అడిగాను. కూలీ, "మీకు తెలియదాయ్య మంతిగోరు యీ ఏల బండిలో వచ్చారు. ఊళ్ళో గొప్పోరంతా వచ్చారు. మనం గేటులోంచి పోలేం కాస్త ఆగాలి పోలీసులు కాపలా కాస్తున్నారు." అన్నాడు. ఎలాగైతేనేం అరగంట ప్లాటుఫారంలో నిలుచోవలసి వచ్చింది. మంత్రిగారు వెళ్ళిపోయారు మేం బయటికి వచ్చాము

తిన్నగా ఇంటికి వెళ్ళాలనుకున్నా. మనసాస్వలేదు. రిక్షా స్మృతి యింటి వేపు మళ్లింది. స్మృతి యిల్లు దగ్గర కొచ్చినకొద్దీ గుండె దడ హెచ్చింది. స్మృతి యిల్లు లేదు!! అయిదారుగురు కూలీలు పనిచేస్తున్నారు. ఒక మోటారు గేరేజి తయారవుతున్నది స్మృతి యింటి జాగామీద. లేత చిగురులలో ఎర్రని పూలతో, పిందెలతో కసుగాయలతో నిత్యమూ నన్నాహ్వానిస్తున్నట్లు దే దానిమ్మ చెట్టు లేదు! అవును, స్మృతి లేదు; స్మృతి ఇల్లూ లేదు; దానిమ్మ మొక్కాలేదు!

"ఎవరివీ గేరేజ్" అని ఒక కూలీ నడిగా. మాట్లాడకుండా మీర యింటి వేపు వ్రేలు చూపాడు. నేను మీర యింటివేపు చూచాను. మేడమీదనుండి గేరేజీ తయారవుతున్నట్టు మీర చటుక్కున లోపలికి వెళ్లిపోయింది. మీర యింటిముందర "చెవర్లెట్ - డీలక్స్" క్రొత్త మోటారు నిల్చుని వుంది!

రణధీర్ యింటికి వెళ్ళాను. గీత నన్నుచూచి కంట నీరు పెట్టినుంది. జరిగినదంతా చెప్పింది గీత, స్మృతికొడుకుని తన అన్నయ్యకు అప్పచెప్పి ఒకరోజున ఊరు వచ్చింది. ఆరోజు స్మృతి గీతవద్దకు వచ్చింది. గణేశ్ తాకట్టు పెట్టిన యిల్లు కట్టేశాక సహా వాటాలు వందలకుపైగా పెరిగిందట. మీర భర్తకారు కొన్నాడట-వాళ్ళకు కారు ఉంచటానికి జాగాలేదు. అందుచేత అప్పిచ్చినవెట్టు వడ్డీతో సహా యిస్తావా? యిల్లు విడిచి వేస్తారా? అని గడరించాడట స్మృతి కాళ్ళా వేళ్ళ పడింది తన బిడ్డలను రక్షించమని ఏడ్చింది; మీరతో చెప్పకుండు. "నేనేం చేస్తాను? మగాళ్ళు నామాట వింటారుటమ్మా! మగవాళ్ళ వ్యవహారాలు నాకెందుకు తల్లీ!" అన్నదట. మళ్లీకసారి స్మృతి, మీరయింటికి వెళ్ళబోతే జవాన్లు 'అమ్మగారు లేరు' అని తలుపు వేసేశారట

నాకు వ్రాసిన ఉత్తరానికి జవాబు రాకపోవటట్టి మరీ నా తుగాలై స్మృతి తన యిల్లు మీర పేరిట వ్రాసిందట. స్మృతి కడుతతో ఏదో చెట్టుక్రింద రెండు రోజులుందట. బిచ్చమెత్తాలని ప్రయత్నించింది. ఓపికలేదు, చేతవలేదు. ఆ తరువాత గీత కనిపించినదే గీత యింటికి వచ్చి సంగతంతా చెప్పింది గీత స్మృతిని బ్రతిమలాడింది. తన యింటికి వచ్చేయమని "-నేనాడు గంజి; లేనినాడు అంతా పస్తు" అని ఎంతోచెప్పింది ఎలాగో స్మృతి చివరకు ఒప్పుకుంది వస్తానని! పాపం గీత స్మృతి వస్తుందని ఆరోజంతా వేచిఉంది కానీ స్మృతి రాలేదు. గీత, స్మృతిని వెదికింది. ఇంటికి కూడా వెళ్లి చూసింది. స్మృతి కనిపించలేదు పూర్వపు స్మృతి స్వంతి ఇల్లు, ఈనాడు కూలిపోతున్నది. పడగొట్టి క్రొత్త మోటారు గారేజిని కడుతున్నారు మీరాభర్తదగ్గరుండి పనులు పురమాయిస్తున్నాడు...గీత తిరిగి వచ్చేసింది

ఇప్పుడు స్మృతిలేదు; స్మృతి ఇల్లు లేదు. స్మృతీ నేనూ కలసి నాటిన దానిమ్మచెట్టు, చిగిర్చిన రెమ్మలు, రెమ్మల నిండా పూసిన పూలు, పిందెలు కసుగాయలు కంటికి కనిపించవు! స్మృతి కేవలం స్మృతి మాత్రమే!

బిచ్చగాడి గుండె

అయ్యంపు వెంకట కృష్ణయ్య

ఒక్కముద్దా పెట్టవమ్మా!
ఒక్క కబళం వెయ్యితల్లీ!
బక్కచిక్కిన జీవి ప్రాణాలు నిలబెట్టి
పారమార్థికచింత బాలింపుమాయమ్మ.
నడిమింటి సూరీడు మిడిసిపడుతున్నాడు
వడగాలి చెవుల్లో-గుడుగుడుల్ తీస్తోంది
కడుపులోనీమంట కానరానీమంట
కళకళా-పెళపెళా-కళవళా బెడుకోంది.
కాసినీ మెతుకు వెయ్యమ్మా!
దోసెడూ గంజిపోయ్ తల్లీ!
పాసిసన్నామైన పరమాన్నమనుకుంట
బంగారుతల్లి నీపాదాలు మ్రొక్కుతా!
రాతిరీపగలనక రాళ్ళతో పోట్లాడి
ఒళ్ళు, గుల్లైపోయి కళ్ళుబీళ్కోపోయి
అరపూటగంజికే సరిపోనికూలితో
అల్లనాడల్లనా డగచాట్లుపడ్డాను
పిల్లజెల్లా నట్లో పెంచుకోవచ్చాను
చెల్లిపోయిన వయసు మళ్ళీవస్తుందా?
చిల్లిబొచ్చాక్కటే చిక్కింది నాతల్లి
పల్లెపట్టుల్లోను పట్నవాసాలలో
మిలమిలా మెరిసేటి - కళలు కాంతులన్ని
నా నెత్తుటన్నీని నగిషీలు దేరాయి
'నావి' అనేహక్కు నాకుమాత్రములేదు
ఎన్నిగోడలు పెట్టినానో
ఎన్ని మేడలు గట్టినానో
ఎన్నెన్నిగోపురా లెత్తినానో నేను
నన్ను "కూలోడవే"నన్నారు మీరంత
దానగర్వాలతో తమ పరువైకొస్తె
తమరుచేసేమంత్ర దాచుకోవచ్చునని
కలిగినోళ్ళిచ్చారు బొచ్చా - దాని
కలవారిఇళ్ళికే తెచ్చా!
కర్మమను పేరుతో - ధర్మమను పేరుతో
కష్టగాళ్ళనోళ్లు - కట్టివేసేందుకై
కలవారికుట్రలూ కప్పిపెట్టేందుకై
కాసినీ మెతుకు వెయ్యమ్మా!
దోసెడూ గంజిపోయ్ తల్లీ!

గుణము లేనిచో డబ్బు వాపసు గ్యారంటీ
కె. వి. ఆర్. మూలవ్యాధి నివారిణి
K. V. R Piles Cure
ట్రేడ్ మార్క్
11 రోజుల కోర్సు చాలును.
ఖరీదు 5/- లు;
పెద్ద పాపులన్నింటిలోను దొరకును
వివరములకు: కవిరాజ్ కొప్పుల వెంకట్రావు బి. యు.,
గొల్లప్రోలు, తూర్పు గోదావరిజిల్లా, సదరన్ రైల్వే.

మైసూరు అసెంబ్లీలో ఆంధ్ర ప్రజావాణి

విశాలాంధ్రలో ప్రజలదే రాజ్యాధికారమని వివరణ

ఆంధ్రరాష్ట్రబిల్లులో సరిహద్దుల సమస్యపై శ్రీ ముల్కా గోవిందరెడ్డిగారి ఉపన్యాసం

మైసూరు అసెంబ్లీలో ఆంధ్రరాష్ట్ర బిల్లు చర్చకు వచ్చినప్పుడు ఆంధ్ర శాసన సభ్యుడు శ్రీ ముల్కా గోవిందరెడ్డిగారు ఆంధ్ర, మద్రాసు, మైసూరు, హైద్రాబాదు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులను పరస్పర ఒడంబడికలద్వారాగాని, సరిహద్దుకమిషన్లను నియమించడం ద్వారాగాని కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతూ ఒక సవరణ ప్రతిపాదించారు. ఆ సందర్భంలో శ్రీ రెడ్డిగారిచ్చిన ఉపన్యాసంలోని ప్రధాన భాగాలను యీదిగువ యిస్తున్నాము.

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం లేకపోవడంవల్ల ఆర్థిక, సాంఘిక, విద్యా విషయాల్లో అనేక అన్యాయాలకు గురిఅవుతున్నారు. గత 40 సంవత్సరాలుగా వారు ప్రత్యేక రాష్ట్రం కొరకు ఆందోళన చేస్తూ వచ్చారు. మద్రాసు రాష్ట్రం నుంచి విడిపడాలని వారు కోరుతూ వచ్చారు. అంతేగాదు. మైసూరు, హైదరాబాద్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలతో కలిసి విశాలాంధ్ర యేర్పడ్డం ఆంధ్రుల చిరకాలవాంఛ. ఒరిస్సారాష్ట్రం ఏర్పడినప్పుడు ఒక జయంధారు కోర్కెను పురస్కరించుకొని ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా నివసించేప్రాంతాలను ఒరిస్సాలో కలిపివేయడం జరిగింది; వారి అభివృద్ధికి ఒరిస్సా ప్రభుత్వం ఏమీ చేయడంలేదు.

తెలంగాణా ప్రజల వాంఛ

అంతేగాదు. దిద్దిగంతాల పేరు గాంచిన తెలంగాణా హైద్రాబాద్ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించింది. ఆక్కడి ప్రజల పురోభివృద్ధికి కమ్యూనిస్టులు కృషిచేస్తున్నారు. ప్రజలహక్కులకై పోరాడే యే పార్టీకి నేను వ్యతిరేకినికాదు. తెలంగాణాలో కమ్యూనిస్టులుగాని, మిలిటరీగాని జరిపిన హింసాకాండను గురించి నేను ప్రస్తావించదలచుకోలేదు. తెలంగాణా ఆంధ్రులు ఆంధ్రరాష్ట్రంలోనే చేరడానికి ఉవ్విళ్ళూరుతున్నారనీ, కమ్యూనిస్టులు ఈ ప్రజావాంఛను బలపరుస్తున్నారనీ మాత్రమే నేను చెప్పదలచుకున్నాను.

శ్రీ నాగయ్య రెడ్డి: అయితే ఆంధ్రులు బాగుపడ్డట్టే!

శ్రీ గోవిందరెడ్డి: ఆంధ్రదేశంలో, ముఖ్యంగా విశాలాంధ్రలో, స్వార్థపరుల ఆటలు సాగవని నాగయ్యరెడ్డిగారు గుర్తించాలి. అందు చేతనే నాగయ్యరెడ్డి వంటి వారు విశాలాంధ్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇక మీదట ఆంధ్ర ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకుంటారని, స్వార్థపరులుకాదు ఆయన గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణా జిల్లాలన్నిటినీ ఆంధ్రరాష్ట్రంలో చేర్చి విశాలాంధ్ర నిర్మాణానికి అవకాశ మేర్పరచియుంటే, రాజధాని సమస్య అతి సులభంగా పరిష్కారమై యుండేది. హైదరాబాద్ నగరం విశాలాంధ్రకు రాజధానిగా ఉండేది.

అంతేగాక 'ఎ' రాష్ట్రాలు 'బి' రాష్ట్రాలు 'సి' రాష్ట్రాలు అంటూ కృత్రిమంగా విభజింపబడిన రాష్ట్రాలను పునర్విభజన జేయాలి. భిన్న కావస్వెత్తుతో ఉన్న సంబంధాల విషఫలితమే ఈ కృత్రిమ విభజన. భాషాదళ్ సంస్థానాలను పూర్తిగా రద్దుచేయడానికి చక్కని అవకాశమిప్పుడు వచ్చింది. దాన్ని మనం ఉపయోగించుకోవాలి. సాధ్యమైనంత త్వరలో సంస్థానాలను రద్దుచేసి భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలి.

మైసూరులో ఆంధ్రప్రాంతాలు

ఆంధ్రప్రజలు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలు కొన్ని మైసూరు రాష్ట్రంలో ఉన్నాయి. అక్టోబరు 1వ తేదీన ఏర్పడబోవు ఆంధ్రరాష్ట్ర సరిహద్దులకని అనుకొని ఉన్నాయి. కన్నడ ప్రజల అధిక సంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాల్లో మధ్యమధ్య ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా ఉన్న గ్రామాలూ కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు చిత్రదుర్గ్ జిల్లాలో యిలాంటి గ్రామాలున్నాయి. హోసదుర్గ్ తాలూకాలో బల్లాల సముద్రం అనేగ్రామముంది. దాని జనాభా 2000. ఆగ్రామస్థులంతా తెలుగేమాట్లాడుతారు. ఇట్టిప్రాంతాలు ఆంధ్రరాష్ట్రంలో చేరాలని నేను చెప్పగా. ఆంధ్రరాష్ట్రానికి అనుకుని వున్న ప్రాంతాలే ఆంధ్రరాష్ట్రంలోకి రావాలి. ఇది చాలా న్యాయ సమ్మతమైన కోర్కె. దీన్ని వరూ కాదనలేరు. అనేకమంది సభ్యులు నాకుముందు మాట్లాడుతూ కన్నడులు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలు మైసూరుకు రావాలని చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తాను. వారి కోర్కెను నేను బలపరుస్తాను. అలాగే ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా ఉన్నప్రాంతాలు ఆంధ్రరాష్ట్రానికి వెళ్లాలనే వాంఛనుకూడా వారు బలపరచవలసియుంది.

ఉదాహరణకు ఆలూరు, ఆదోని, రాయదుర్గతాలూకాలకు అనుకొని వున్న కొన్ని ప్రాంతాల్లో ఆంధ్రులు అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. కుడ్లిగి తాలూకాలోని గుడిహాళ ఫిర్కాలో 100కి 90 మంది తెలుగు భాషమాట్లాడుతారు. ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడిన రాయదుర్గ్ తాలూకాకు అనుకొని మొలకలమూరు తాలూకా ఉంది. ఆ తాలూకాలో 100కి 80 మంది తెలుగుభాష మాట్లాడే ప్రాంతాలున్నాయి. సాందూరు, సోనేపేట, సిగుపుప్ప తాలూకాలలో కూడ యిట్టి గ్రామాలున్నాయి. ఇవి ఆలూరు, ఆదోని తాలూకాలకు అనుకొని వున్నాయి. అనంతపూర్, చిత్తూరు జిల్లాలకు అనుకొనివున్న కోలార్ జిల్లాలో 100కి 80 నుంచి 90 వరకు తెలుగు మాట్లాడేవారున్నారు.

ఇట్టి సరిహద్దు సమస్యలన్నీ సుహృద్భావంతో పరిష్కరించాలి. ఆంధ్ర, మద్రాసు, మైసూరు, హైదరాబాద్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధులు పరస్పర ఒడంబడికల ద్వారా వీటిని పరిష్కరించుకోవచ్చు. లేదా కేంద్రప్రభుత్వం సరిహద్దు సంఘాలను నియమించవచ్చు. ఆంధ్ర - మైసూరు రాష్ట్రాల సరిహద్దులు కూడా సరిహద్దు సంఘం ద్వారా నిర్ణయించుకోవచ్చు. ఆంధ్రరాష్ట్రం మేర్పడిన తర్వాత నెలరోజుల్లో అట్టి సరిహద్దు సంఘం నియమింపబడాలని నా అభిప్రాయం.

"కమ్యూనిస్టు భూతం"

ముఖ్యమంత్రి నామీద ఒక ఆరోపణ చేశారు. కమ్యూనిస్టుల వాదనను నేను బలపరుస్తున్నానని ఆయనఅన్నారు. కమ్యూనిస్టులు భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణాన్ని కోరుతున్నమాట నిజమే. అయితే, కాంగ్రెసువాదులు కూడా యీ ప్రజా వాంఛను కాదనడంలేదు. ఉదాహరణకు ముఖ్యమంత్రి కానల్ నగర్‌లోను, మెంగళూరులోను భాషారాష్ట్రాల నిర్మాణాన్ని బలపరుస్తూ ఉపన్యాసాలిచ్చారు. అధికారంలోవున్న ప్రతిపార్టీ అభ్యుదయకరమైనఉద్యమాలను "కమ్యూనిస్టుభూతం" చూపి వక్రంగా చిత్రించడం పరిపాటే. కొరియాలో శాంతి స్థాపనకై ప్రముఖ పాత్రవహించిన పండిట్ నెహ్రూను సింగ్లారీ కమ్యూనిస్టుగా చిత్రించలేదా?

బళ్ళారి సమస్య

శ్రీ గోవిందరెడ్డి ఆంధ్రరాష్ట్ర బిల్లుపై జరిగిన ప్రాథమిక చర్చలో పాల్గొంటూ, జులై 25వ తేదీన యీ క్రింది విధంగా ఉపన్యసించారు:

బళ్ళారి సమస్యను గురించి మిత్రులు తమ రిపోర్టులో అనేక విషయాలు

(మిగతా 4 వ పేజీలో)

అగస్టు 15

నాగభైరవ కోటేశ్వరరావు

"నేడు ఆగస్టు పదిహేను
వేడుగ్గా ఉండాలి అందరూ
బాపూ యిచ్చిన ఆశయాలు
మనం మరిచిపోయేంతానీ మరి
రేపటినుంచైనా ఆచరించాలి"
పెద్దగా ఉపన్యసించాడు
ఖద్దరు లాల్చీ పెద్దమనిషి

"అరె! టైం కావచ్చింది!
ఒరె! ఖద్దరు బట్టలుయేవీ?"
ప్రోపించాడు 'ఫ్యూస్' పైన
పతాకోత్సవానికి వేయాల్సిన ఆసరర్
సైనిక విన్యాసం చూచేందుకు
పైన ఏమీలేని కారులో
బయలుదేరాడు భార్యతో
పాలక వర్గంలోని ఒకడు
పోలీస్ 'వాన్'ల 'గార్డు'తో

"లేడీస్ అండ్ జంటిల్‌మన్
వేడి కాఫీ పుచ్చుకొండి
ఈనాడు మనకు పర్వదినం
భారత స్వాతంత్ర్య పుణ్యదినం"
టీపార్టీలో ఘోషించాడు
రేపురాష్ట్రా నిగ్గాబోయే ప్రధాని కాబోలు!

పదిహేను ఆగస్టు నేడు
ఎంతమంది 'వేస్టు' యీనాడు
ఈనాడు గూడా కూలీ
ఇవ్వాలిగా వీళ్ళకు!
విలవిల పోయాడు ఓనరు
శలవిచ్చినందుకు మిల్లుకు

"పదిహేను ఆగస్టు
అబ్బా యీ నాటికి 'రెస్టు'
అవునో, కాదో పర్వదినం
అయినా మాకు శలవు దినం"
అన్నాడొక గుమాస్తా
అంట్లుతోముకునే అర్ధాంగితో

ఆగస్టు పదిహేను నేడు
అయితే దిగులెందుకోయ్ యీనాడు?
ఇంట్లో బియ్యం, వంట్లో కులాసా
ఇల్లాలి మందు, పిల్లాడి పాలు
ఏవీ లేకపోయినందుకు!
చావలేక బ్రతుకుతున్నందుకు!

పండగ సందట్లోనే పాపం
ప్రాణాలు విడిచాడేం వాడు?
వాడికేమీ లేదు ఆస్తి
వైద్య సౌకర్యం దొరుకుగానాస్తి
అందుకనే ఆత్మహత్య
ఎవ్వరికీ లేదు చింత!!